REG No. M.2185 REG-No N45

The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు-దక్కను

1-3-57

GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౫ | ప్రమోదూత నామ సంవత్సర కార్తీక బ॥ ౬ బుధవారము **12—11—30** | సంచిక ౯౦

బహిరంగలేఖ

మా॥ రా॥ శ్రీ నాగం కృష్ణారావు, చిపురుపల్లి అప్పారయ్య, వంగపల్లి నీలకంఠం గార్ల మూలముగా

శ్రీమాన్

యమ్. పి. కృష్ణమాచార్యులుగారికి

1 ఇటీవల మీరు హైదరాబాదు ఆర్యసమాజ అగ్రాసనాధిపతిగారికి వ్రాసి తెగ్యాత యారంచేయు ప్రకటించిన బహిరంగ వాదాహ్వానమును మేము కూడ చూచియున్నాము మేము ఆర్యసమాజీయులమైనను కాకపోయినను అందులోని విషయములు సమస్త హిందువులకు అవసరములే కావున మేము మీకీ బహిరంగ లేఖ మూలముగా క్రింది సమాధానముల నడుగ వలసి వచ్చినది సత్యాన్వేషణమునకై బద్ధకంకణులై యున్నట్లు మీ ఆహ్వానము తెలుపుచున్నది కావున యేదోయొక మిషపెట్టి మాకు ప్రత్యుత్తరమీయక మానుకొనక పక్షములోగా మీ ప్రత్యుత్తరముల తెలియజేయవలయునని గోరుచున్నాము

1 శ్రీమాన్ రామచంద్రజీ బుద్ధదేవుజీ పండితులు అవతార పురుషులను పూజ్యులను నిందించినారని మీరు ప్రకటించి యున్నారు ఇయ్యది శుద్ధ అబద్ధము ఇచ్చట ఒకానొక మహమ్మదీయ మత ప్రచారకుడు శ్రీ రామ కృష్ణాది యవతారములను సీతమొదలగు పరమపతివ్రతలను వేదములను బ్రాహ్మణులను బహిరంగ సభలలో దూషించుచు తాను చెన్న బసవేశ్వరుని యవతారమునని చెప్పుచు హిందువుల హేళన చేయుచుండగా యీరాష్ట్రములోని సనాతనులమని చెప్పుకొను పండితులుగాని పరమహంస పరివ్రాజకులుగాని ఆయనకు ప్రత్యుత్తరమీయ జంకుటచే యిచ్చటి వైదిక ధర్మాభిమానులచే రామచంద్ర బుద్ధదేవ పండితులాహ్వానింపబడిరి వారు మన యవతారముల మహాపురుషుల వేదముల బ్రాహ్మణుల నలుబది యేబదివేల జనులుగల బహిరంగ సభలలో ప్రశంసించి ఆ మహమ్మదీయునకు తగు ప్రత్యుత్తరమిచ్చిరే గాని దూషించలేదు. ముమ్మాటికిని దూషించలేదు ఆర్యసమాజికులు కానటువంటి హిందువులు కూడ వేలకొలది సికింద్రాబాదు హైద్రాబాదులలో వారి ఉపన్యాసముల విని వారినిగూర్చి ప్రశంసించి యున్నారు విగ్రహారాధననుగూర్చి తమకుగల భేదాభిప్రాయమును తెలియజేసిరేకాని విగ్రహారాధకులను దూషించలేదు కాబట్టి అట్టివారిపై అంతటి అక్రమమైన నిందను మోపుట మీబోటి వారికి న్యాయముగాదని మేము భావించుచున్నాము. కాబట్టి వారిపై మీరుమోపిన నిందను పునర్విమర్శించుటయో లేదా వారే సభలో యేసందర్భములో యవతారముల దూషించిరో తెలుపుటయో కావలయునని మేము గోరుచున్నాము.

2. వర్ణవిభజన పుట్టుకచే కలుగు ననియు స్వధర్మాచరణముచే ఉత్తమ పదమందుటకదియే బలవత్తరమైన మార్గమనియు మీరు వ్రాసియున్నారు. మంచిదే. అట్లైన సనాతనులమని చెప్పుకొనుచు తమ కులవృత్తుల మానుకొని ఇతరకుల వృత్తుల నవలంబించుచున్న బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు [illegible] కుల వృత్తుల నవలంబించిన వారికి శాస్త్రమేమి ప్రాయశ్చిత్తము విధించుచున్నది? ఆ ప్రాయశ్చిత్తమును యథావిధిగా కులధర్మమును వదలిన వారిపై యిప్పుడు ప్రయోగించుచున్నారా? శాస్త్రరీత్యా శూద్రులు కేవలము బ్రాహ్మణ శుశ్రూషనే కదా చేయవలసినది? ఆ బ్రాహ్మణులు భోజనముచేయగా మిగిలిన దానినే కదా వారు భోజనము చేయవలసినది? అట్లైన్న ఇప్పుడు కేవలము శాస్త్రరీత్యా నడచుకొనవలెనని మీ సనాతన ధర్మముపై యభిమానమును చూపుచున్న శూద్రులెల్లరును ఆరీతిగనే బ్రాహ్మణ శుశ్రూషచేసి, వారు భుజించగా మిగిలిన శేషమును భుజించుచున్నారా? అట్లు బ్రాహ్మణ శుశ్రూష చేయజాలని శూద్రులకు శాస్త్రమేమి ప్రాయశ్చిత్తమును విధించుచున్నది? ఆ ప్రాయశ్చిత్తమును అట్టి శూద్రులయెడ యిప్పటి బ్రాహ్మణులు ప్రయోగించుచున్నారా? మన ధర్మశాస్త్రములలో బ్రాహ్మణులు శూద్రులతో జీతమివ్వకనైనను బలవంతముగా పనిచేయించుకొనవచ్చునని వ్రాసియున్నారుగదా? ఇప్పుడు సనాతనులమని చెప్పుకొనెడు బ్రాహ్మణులు శూద్రులతోనట్లే యుచితముగా బలవంతముగా సేవ జేయించుకొనుచున్నారా? అందుకు శూద్రులు సమ్మతించుచున్నారా? అట్లుచితముగా బ్రాహ్మణ శుశ్రూషచేయ సమ్మతింపని శూద్రులకు సనాతన ధర్మీయులు యిప్పుడేమి ప్రాయశ్చిత్తమును విధించుచున్నారు? అట్టి ప్రాయశ్చిత్తమునకు వారు సమ్మతింపనియెడల వారి నేమిచేయుచున్నారు? ఈ ప్రశ్నలట్లుండ యీకాలములో యెవరేజాతికి చెందినవారో తెలిసికొనుట దుస్తరముగా నున్నది కలియుగములో క్షత్రియ వైశ్యులు లేరని శాస్త్ర ప్రమాణయుక్తముగా పీఠాధిపతులచేతులు వ్రాయుచున్నారు ఇందుకు విరుద్ధముగా రెడ్డి కమ్మ వెలమ బొందిలీ జాతులవారు తాము క్షత్రియులమని తెలుపుచున్నారు కోమటి మార్వాడీ అగర్వాలా బనియా మొదలగు జాతులవారెల్లరును తాము వైశ్యులమని చెప్పుకొనుచున్నారు కావున దయచేసి కలియుగములో క్షత్రియ వైశ్యులు యున్నారోలేరో? ఉన్నయెడల యే జాతివారు నిజమైన క్షత్రియులో ఎవరు నిజమైన వైశ్యులో ఎవరెవరు శూద్రులలో చేరినవారో ఎవరెవరు సంకరజాతులలో మీరే తెలుపవలసి యున్నది.

3 బాల్య వివాహములనుగూర్చి వ్రాయుచు ఏ మతమైనను యిందుగూర్చి భిన్నాభిప్రాయముసంగజాలదని వ్రాసియున్నారు అట్లైన పూర్వమునుండి యిప్పటివరకు రజస్వలానంతర వివాహములనే చేసికొనుచున్న క్షత్రియులమని చెప్పెడు రాజపుత్రులేమతమువారు? ఇప్పటికిని రజస్వలా వివాహములనే చేసికొనుచున్న ఉత్తర హిందూస్థానపు కన్యాకుబ్జ బ్రాహ్మణులును మలబారులోని నంబూద్రి బ్రాహ్మణులును యేమతమువారు? ఇప్పటికిని రజస్వలా వివాహములనే యాచరించుచున్న నాయుడు మొదలియారు కమ్మ రెడ్డి మొదలగువారేమతమువారు? వారెల్లరు వైదిక మతావలంబకులు గారా? హిందువులు గారా? వారిలో రజస్వలా వివాహముల జేయించుచున్న పురోహితులెవరు? సంభావనలనుగైకొనుచున్న పండితులెవరు? వారెల్లరు వేదశాస్త్ర పరిచయములేని మూర్ఖులేనా? వైదిక మతస్థులు కారా? సనాతన ధర్మవాదులలో శ్రీ శివప్రసాదు వీరభద్రశాస్త్రి గార్లు సహితము క్షత్రియ శూద్రులకు రజస్వల వివాహమే శాస్త్రీయమని వ్రాసియున్నారు గదా! [illegible] వ్రాసినదేనా? వారుకూడా హిందువులు కానివారేనా? వారు శాస్త్ర శూన్యులేనా?

5 ధర్మ విసర్జనము విధవా వివాహాదులు హిందూమత విరుద్ధములని వ్రాసి అవి సంసార సౌఖ్యమును నాశనముచేయునని వ్రాసియున్నారు ఇప్పుడీ రెడ్లను లింగాయతులలోను ఉత్తమ శూద్రులలో కొన్ని జాతులలోను నాచరణలో నున్నవి కదా? కొన్ని బ్రాహ్మణ వైశ్యులకంటె వితంతూ దుస్థితి తక్కువగానే యున్నది కదా? వారెల్లరును హిందువులుగారా? కాకపోయినచో సనాతనులమను పురోహితులు వారి యిండ్లలో శుభాశుభకర్మలనేల జేయించుచున్నారు? లేక ఆ పురోహితులుకూడ హిందూమతమునకు సంబంధించినవారు కారా? అట్లయిన ఆ పురోహితుల నేమతస్థులుగా పరిగణింపవలయును? వివాహములు లేకపోయినచో శాస్త్రములు వితంతువుల నేరీతిగా నుండమని విధించుచున్నవి? తల గొరిగించుకొని ఉప్పులేని చప్పిడియన్నమును దినమునకొక్కమారు భుజించుచు నేలపై పరుండుచు సదా భగవద్ధ్యానములో కాలము గడుపుచుండవలెనని శాస్త్రములు విధించుచుండగా యిప్పటి సనాతనులమని చెప్పుకొనెడు వితంతువులెల్లరును అందుకు విరుద్ధముగా నడుచుచున్నారే? అందుకు వారికేమి ప్రాయశ్చిత్తము నొసంగుచున్నారు? ఏబది అరువది డెబ్బది సంవత్సరముల ప్రాయములో వృద్ధులు వివాహములు చేసుకొనుచున్నారుగదా? అవి శాస్త్రీయములేనా? కాకపోయినచో వారికేమి ప్రాయశ్చిత్తమును విధించుచున్నారు?

5 నాలుగువర్ణములలో నాలుగాశ్రమములనుకూడ సనాతనులు కాపాడుకొనవలయును గదా? ఇప్పటి బ్రహ్మచారులెల్లరును గురుకులములలో ప్రవేశించుచున్నారా? వేదములు చదువుచున్నారా? గృహస్థులెల్లరును ప్రతిదినము పంచమహాయజ్ఞములు చేయుచున్నారా? గృహస్థాశ్రమమును ముగించిన వెనుక అడవులలో ప్రవేశించి వానప్రస్థ ధర్మముల నాచరించుచున్నారా? తుదకు సంపూర్ణముగా స్వార్థరహితులై లోకసేవకొరకు సన్యాస ధర్మము నవలంబించుచున్నారా? ఈ నాలుగాశ్రమములపై యభిమానముంచియు నక్రమముగా నాచరింపని ద్విజులకు శాస్త్రములేమి ప్రాయశ్చిత్తమును విధించుచున్నవి? వారిని సనాతన ధర్మీయులు ప్రయోగించుచున్నారా? లేనిచో అట్లూరకుండుటకు కారణమేమి?

6 ద్విజులు ప్రాతస్సంధ్యయందు సూర్యోదయమగువరకు నిలచియుండియు, సాయం సంధ్యయందు నక్షత్ర దర్శనమువరకు గూర్చుండియు గాయత్రీ మంత్రమును జపించడో అతడు శూద్రునివలె సమస్త కార్యములనుండి బహిష్కారము చేయదగినవాడని శాస్త్రములు నొక్కి చెప్పుచున్నవిగదా? ఇప్పటి బ్రహ్మక్షత్రియ వైశ్యులు సనాతనులమని చెప్పుకొనెడువారు అట్లు నడచుకొనుచున్నారా? సంధ్యావందనమనగా నేమిటో తెలియక తమ వ్యవహారములన్ని చక్కబెట్టుకొనుచు యేవదిగంటలకో యే పదకొండుగంటలకో లేచి వదలి కేవలము

కేశవ నామముల నలుగురు నూచుటలో యున్న
ట్లు జపించుచున్నారు కదా? వారి శ్లోకరము చూపడు
చవలె నమ స్తోత్రకావ్యములను ఏ శాస్త్రప్రమాణమునకుగా
నము మీరారు బహిష్కరించుచున్నారా? లేకపో
యినచో అట్లు చదువుటకు కారణమేమి?

7. ఇప్పటి పీఠాధిపతులనబడువారు శాస్త్ర
రీత్యా క్రమముగా సన్యాస ధర్మములనెర
వేర్చుచున్నారా? అట్లు నెరవేర్చుచున్న యెడల
యిప్పటి యాధ్యైతిక మతకల్లోలమున కంతకును
కారణమేమి? అట్లు నెరవేర్చుట లేకపోయినచో
వారికేమి ప్రాయశ్చిత్తము శాస్త్రములు విధించు
చున్నవి? వారినిసంఘమేరీతిగా గౌరవించవలయును

8 శైవులు, వైష్ణవులు, శాక్తేయులు మొద
లగువారు ఒకరినొకరు అంటకూడదనియు ముట్ట
కూడదనియు మాడకూడదనియు ప్రతివారు తామే
వైదికులమనుచు అన్యుల వైదికులుగారని చెప్పుచు
డంకా బజాయించుచుండగా పరస్పర విరుద్ధములగు
యీ శాఖలన్నిటిని సనాతన ధర్మస్థములుగానే
లెక్కబెట్టి అన్నింటికి ఒక్క వేదమే ప్రమాణమని
మీరెట్లు సాధించెదరు? ఒకవేళ యెంత పరస్పర
విరుద్ధులైనను అందరు వేదమును మాత్రమే ప్రమా
ణముగా నంగీకరించెడు వారుగావున వారిలో వారికి
సహన భావముండవలయుననియు ఆ కారణమున నే
యనియు మీరు బోధించెదరేని ఆర్యసమాజికులు
కూడ! వేదమునే ప్రమాణముగా నంగీకరించు
చున్నారుగదా? వారితోకూడ నాసహన భావము
నే మీరేల చూపరు? శైవులు వైష్ణవులను
వైష్ణవులు శైవులను దూషించినట్లుగా అంట
రానివారు ముట్టరాని వారు చూచినచో సచేల
స్నానము చేయవలయు నని బోధించునట్టి బోధలు
ఆర్యసమాజికులు తక్కిన హిందువులను గూర్చి
బోధించుట లేదుగదా? వారిపై మీకింత ద్వేష

మెందులకు? శివదర్శనము మహాపాతకమని బోధిం
చు వైష్ణవులకంటెను, విష్ణుదర్శనము మహాపాతక
మని బోధించు శైవులకంటెను, నాస్తికుని చూచిన
సచేల స్నానము చేయవలెనని చెప్పెడు శైవులకంటెను
లింగము త్రాకిన ప్రాయశ్చిత్తము చేసుకొనవలెనని
చెప్పెడు వైష్ణవుల కంటెను ఆర్యసామాజికుల
చెప్పెడు బోధలు అక్రమమైనవిగను అసహ్యములు
గను నుండునా?

వీని ప్రత్యుత్తరముకై పురజనులనేకులు
కుతూహలముగా నుండిరి కావున సాధ్యమైనంత
శీఘ్రముగా మీ ప్రత్యుత్తరముల తెలియజేయ
వలెనని కోరుచున్నాము ఒకవేళ గడువుదాటి
నప్పటికి మీరు ప్రత్యుత్తరమీయనిచో యీ రకం
డెదరేని మీరు యింకను మీరే బోధించెదరు
చున్న శాస్త్రీయ సనాతన ధర్మాచార విషయము
బలో చక్కగా అనుభవము గలవారు కాలేదనియు
మీ వాదమును వీరారు నిలువ బెట్టకొన నవరు
అంగీకారనియు ప్రకటించెదము

ఇట్లు
పులిగిళ్ల అంజయ్య గుప్త
సికింద్రాబాదు

నాయీబ్రాహ్మణ శాఖలు

ఇండియా గవర్నమెంటు ఉత్తరువు

అఖిల భారతీయ నాయీ బ్రాహ్మణ
మహాసభ (కాశీ) నాయిలకు (మంగలివాండ్రు)
బ్రాహ్మణ వర్ణమునకు చెందినవారని తెలుపు
గావించుటకు గత పది సంవత్సరముల నుండియు
ప్రోబాను సలుపుచున్న రాబోవు జనా
భాయందు నాయీలందరును నాయీబ్రా
హ్మణులుగా పరిగణింప బడవలెనని యీ సభవారు
గత జూలై 12 వ తేదిన వైస్రాయి గారికి విన్న
పము గావించిరి ఆ విన్నపమునకు ప్రత్యుత్త
రముగా ఇండియా గవర్నమెంటు కార్యాలయము
(సిమ్లా)నుండి సెప్టెంబరు 19 వ తేదిన యీ క్రింది
యుత్తరువు పంపబడినది.—

25.8 1930 తేదీ సి. సి 1182 నెంబరు, గల
మీయొక్క లేఖ సందర్భమున నాయీ బ్రాహ్మ
ణులను పేరుతో నొసగబడు సంఖ్యలను అంగీకరింప
వలసినదిగ జనాభా సుపరింటెండెంట్లకు ఉత్తరువు
గావించబడినది ”

ఇండియా గవర్నమెంటువారిచే జారీచేయ
బడిన పై యుత్తరువు ప్రకారము భారతదేశమం
దలి వివిధ ప్రాంతములలో నివసించుచున్న
నాయీలు (మంగలివాండ్రు) అందరును “నాయీ
బ్రాహ్మణులుగా” పరిగణింపబడుటకు హక్కును
పొందియున్నారు కాబట్టి భారతదేశమంతటను
నివసించుచున్న మనజాతి సోదరులందరను రాబో
వు జనాభాయందు తాము నాయీ బ్రాహ్మణ
జాతి వారమని తెలియ పరచుట కెట్టి సందే
హము నుండజాలదు మరియు, వివిధ రాష్ట్రముల
యొక్క జనాభా సుపరింటెండెంట్లకుగూడ
పై విధముగ యుత్తరువులు యీకు చేరినవి. కా
బట్టి యిందు కెవ్వరును నాక్షేపించజాలరు ఎవరైన
ఆక్షేపించుచుండిన ఆ విషయమును వెంటనే
యీ క్రింది చిరునామాకు తెలియజేయవలెను.

యజ్ఞోపవీతమును ధరించవలసిన నాయీలు
కూడ “నాయీబ్రాహ్మణులు” గా పరిగణింపబడు
టకు హక్కుపొందియున్నారు.

కేవలీ ప్రసాదశర్మ కార్యదర్శి అఖిలభారత
నాయీబ్రాహ్మణ మహాసభ కాశీ

శ్రీ రామదుర్గా థియేట్రికల్ కంపెనీవారు

మరి సంస్థల యినాములు విరాళాలు

ఈ [illegible] ప్రాముఖ్య [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

వరంగల్లు జిల్లా రైతుల దుస్థితి

(స్వంత విలేఖరి)

ఈ వత్సరము మొదటినుండియు, కర్షకులకు విషాదకరముగానే యున్నది. ఒకవైపు ప్రజలు వర్షము దైవమూ దయచూపునని యెదురుచూచుచుండ, వేరొక వైపు [illegible] గంటలలో [illegible] వర్షమని ప్రకటించబడుట ప్రతి కాలమునకు అంతరిక్షమే తెలిసిన [illegible]. ఈ ప్రాంతములో కొన్ని కొన్నిటి వారికి పశువులకు తృణోదకములు సహితము లభించుట కడు దుస్తరముగా నుండుటచే బావులమీద నీరు త్రాపుచు గడ్డి క్షేత్రములను ద్రొక్కివేసి రక్షించు కొనవలసివచ్చెను. కాని దైవానుగ్రహము వలన నెల రోజులనుండి యీబాధ కొంతవరకు తగ్గినది

ఒకచో నిర్వాహ్యముగాను, వరొకచో [illegible] వలసినవస్తువు లభించుకొనుటయు, కాని సమయములో కురియుటచేతను, యీ ప్రాంతములో పునాసలు సగముకన్న తక్కువగా ఫలించలేదు ఆభాగము పంటసహితము ఇటీవల కురిసిన తుషారములచే, చేతికి రాన లేదు వచ్చినను ముక్కియు మురిగియు, మంచివస్తువులను కొనుధరలో సగముధరకైన కొనుస్థితిలో లేకున్నవి.

ఆబాధలు నాగటి మరింత ఘోరముగా నున్నది ఈవత్సరము వర్షాకాలము మొదటినుండి తుదివరకు పలుచోట్ల సరిగా తొమ్మిది రోజులయినను చెరువునీరు పారియుండలేదు మొదట చెరువులలో నీరులేకుండుటచే భావులకు మోటలు పెట్టి నారు పోసిరి నారు పెరిగి పోయెను, కాని చెరువులోనికి నీరుమాత్రము రాకాపోయెను. వచ్చినయెడల నీయెను నుఱ్ఱు పట్టెదుమని దున్నుకొని నాటు ముదిరిపోవు చున్నందున ఆకాశముపైపు తలయెత్తి చూచుచుండిరి కానిలాభము లేకాపోయెను. నిరాశజెంది కొన్నిచోట్ల పోసిననారుకు తిలోదకములు వదలి యూరకుండిరి దైవాభీష్టము వేరుగానుండెను ఇంతలో ఆకాశమునకు మబ్బులు కనుపించ నారంభించెను ఒకటిరెండు వర్షములు కురిసి చెరువులకు [illegible] మారెను యెనిమిది వచ్చెను అదివరకే నారు పెరిగి యున్నందునను, ఆకాశము మేఘయుక్తమై యూశాజనకముగానుండకపోవుటచేతను, ధాన్యము ఫలించకున్నను పశువులకు మేత యైనను లభించునను యాశతో ఆకాలమయినను, ఉన్నకొద్దినీటితోనే తొందరగా కావలయునను నాతురతచే, కొట్టంపుమూళ్లనిచ్చి నాట్లు వెయించువరకు, చెరువులలో నీరులేకుండుటచే పొలములు నెరెలువారాయు, తిరిగివర్షమునకు నిరీక్షించుచు నిరాశజెంది, పుడెల్ల యేడ్చినవాని కండ్లు తుడిచినట్లు ఒక్కొక్క కడలు పడుచుయింత వరకు పండకుండ, పండకుండ, పంచునామాలు కాకుండ, రకము తప్పకుండ యుండుటచే కర్షకుల ఘోష యింతింత యని వ్రాయ నలవిగాకున్నది

ఎంపుచు, తమచుచు, యకరమునకు రూ 220 వసూలుచేసినను, పంచునామాలు వేయుకర్షకములు [illegible] సర్కారువారు పూర్తిచేస్తే [illegible] రూ 220 వసూలు చేయుటకే రు ౧౸౫ రూప్యముల విలువయగును సర్కారుసెస్తు య౧కి రు ౧౦ నుండి రు ౧౩ వరకున్నది దానికి లోకల్ ఫండు, నీరు బంచరాయి చేర్చిన రు ౧౧ నుండి రు ౧౬౪౦ వరకు అగును యీలెక్కను చూస్తే రైతులాను సంవత్సరము కష్టపడి చేసిన కాయకష్టము, సాహుకారు వద్ద తెచ్చిపెట్టిన [illegible] [illegible]

వలసినవాడగు చున్నాడు. కొన్ని సందర్భములలో చెరువు క్రిందనుండి నీరుండి గాడిదలు, గొడ్డలు పొలములకు రాని వలన్నకొనుపడినను ఎక్కరకురాకయు రూ 220 శిస్తు వసూలు చేయవలెను సర్కారువారి పూర్తిశిస్తు మాగ్రిము చెప్పవలెను. ఇదిమరింత ఘోరమయినది, విచారణీయాంశమునై యున్నది

కావున యీవిషయమును మాన్యులగు తమరు పరిశీలించి, దయామయులగు మన సర్కారువారికి పై విషయముల మూలకమై రైతులకుగలుగు చున్న కష్టనష్టములను తెలిపి సాధ్యమగునంతవరకు పొందవలసినట్టు యీ చట్టమును తీవరగతో [illegible] నుండు పటుల పూర్వప్రయత్నించవలసినదని గౌరవముగా కోరుచున్నాను (ఒకరైతు)

పురపాలక సంఘముపై డిక్రీ

రోడ్డు బాగుచేయనందున ఆరుపాయిల డిక్రీ యివ్వబడెను

అన్ని రోడ్లను బాగుపరచుటకు చాలినంత ధనములేదని పురపాలక సంఘమువారు తప్పించుకొనుటకు ప్రయత్నించుట

పురపాలక కార్యాధికారి ఈ శాఖప్రజాయత్తశాఖ కాదని వాదించుట

ఈదావా మౌల్వీ ఇబ్రాహీం అలీసా॥ వకీలుచేత చేయబడెను. వీరు ౧౩౩౯ ఫస్లీ తీరు [illegible] తేదీనాడు తమ గృహమునకు రోకాత్రేండి చార్మినారుపైపు వచ్చుచుండగా నడచుచున్న మురికి కాలువలో తుగలి యుండగానందు మోటారు దిగబడి గార్లీన్, స్యాష్గార్డ్, విరిగిపోవుటచే రు ౫౬-౮-౦ లనష్టము గలిగెను కానివీరు నామమాత్రము ఆరు పాయిల దావా పురపాలకసంఘముపై వేసిరి ౧౩౪౩ ఫ ఆజూరు ౧౮ తేదీనాడు పురపారిశుద్ధ సంఘమునకు నోటీసు పంపిరి కాని వారు తిరుగబడి వరించదని [illegible] దావాను వాది ప్రతివాది సమ్మతించవలసిన [illegible] మిచ్చెను. పురపాలకసంఘము ప్రత్యుత్తరమిచ్చుచు "పురపాలక సంఘము నగరములోని ప్రతి సందును బాగుపరచుటకు సరిపోవు ధనములేదు, ఇంతియేకాక వారికి దావా వేయు నధికారము సంక్రమించి యుండదు ఎందుకనగా పురపాలక సంఘము ప్రజాపక్షమునకు జెందినది గాదు అని పురపాలక సంఘమువారు నిరాకరించిరి

ఇందుపై న్యాయవాదుల వాదప్రతివాదనలు జరిగినపిమ్మట దివాని బల్దా మూడవ తరగతినాజం సా॥ దిగువ తీర్పుగావించెను —

ప్రథమ విషయము ముద్దాయికి దావాచేయు నధికారము గలదా? ఇందుపై పుర పాలక సంఘపు వకీలు దక్కన్ లా రిపోర్టు (ఇదిమానికలా ఇర్నల్) సంపుటము ౧౮ పేజీ ౫౨౩ను, మదరాసులాజర్నల్ సంపుటము ౩౯ పేజీ ౩౬౧లోని తీర్మానము గా గొనెను. గాని యివి యిందుకు సంబంధించినవి గావు పురపాలక సంఘము ప్రభుత్వకార్యాలయమే కాని దీనికిని ఇతర కార్యాలయములకును భేదము గలదు ౧౩౩౯ ఫ చట్టము ౫ సెక్షన్ ౨లో దీనిపేరు లేదు. ఇట్టివిధమగు దావాకు (౩౯౯) సెక్షన్పై నోటీసు జారీ చేయుట క్రమమైనదే

ప్రతివాది వకీలు ఇ లా. మద్రాసు సంపుటము ౩౯ తీర్మానము మాపించినారు. కాని ఇది దీనికి సంబంధము కలిగిలేదు. అది సామాన్యశాఖ వివయిక కార్యాలయము గాని ప్రభుత్వ కార్యాలయము అనుట స్పష్టమే.

ఇక పురపాలక కార్యాలయము నష్టమును బాధ్యత వహించునా లేదా యను విషయమును రోడ్లను బాగుపరచు యధికారము పురపాలకమునకే సక్రమించి యున్నదని నుడివియున్నారు. దీనితో ఏకీభవించుచున్నాము

పురపాలక సంఘమువారు అన్ని రోడ్లను బాగుపరచుటకు సరిపోవు ధనము లేదని చెప్పియున్నారు ఇది తృప్తికరము గాదు పురపాలక కార్యాలయమువారు ప్రజోపయోగమునకు రోడ్లను తెరచియుంచినప్పుడు, ఆరోడ్లవలన ప్రజలు లాభము పొందుచున్నంతవరకును, ఆమధ్య నిరంతరమైన నష్టముగలిగిన నాబాధ్యత ఆశాఖపైన నే యుండును ఇంతేకాక నాయపాయస్థలము ప్రక్కగా పోయియుండిచో నష్టము తప్పునని యనుకొన్నను అపాయస్థలము మరుగుపడుటవలనను చెత్తపోయబడి యుండెను. ఇన్ని కారణములచేతను నావిచారములో బాధ్యత పురపాలకముపై నున్నది. కావున డిక్రీ పొందుటకు వాది హక్కుదారుడైనాడు

మౌల్వీ అజీజు అహమదు ఖాన్
మూడవ తరగతినాజం
౫౦ అబాన్ ౧౩౪౩ ఫ

పాటకము

[illegible]

ప్రకటన.

పరిమోమానాను సంవత్సర [illegible] బుధవారం గోలకొండ పత్రికలోను, ముషీరు దక్కన్ పత్రికలోను జిడికల్లు జాతర గొప్పగా జరుగునని ప్రకటన చేయించబడినది కాని ప్రస్తుతము వైద్య శాఖనుండి నిషేధము ౧౩౪౪ ఫ ఆజాదు ౨౨వ తేది ముగాసిలాద్వారా స్థానిక జాతర చేయుటకు ఉత్తర్వు అయినది కనుక పై పత్రికలనుసరించి సమస్తజనులకు తెలియ చేయుటమేమనగా యీ సంవత్సరము జిడికల్లు జాతర పై యుత్తర్వు ప్రకారము జరుగును కనుక యేమ ప్రదర్శనము మొదలగునవి జరుగవు

సయ్యద్ అహమద్
తహసీల్దారు వ మీరాదు మజ్లిసు
[illegible]

గోలకొండపత్రిక
ప్రమాదూతినామ సం|| కార్తీక ...
బుధవారము

కేశవరావు గారి చిత్తుశాసనములు

పండిత కేశవరావుగారు మన శాసనసభయందు వితంతూద్వాహముగూర్చియు, గర్భాధాన వయోనిర్ణయముగూర్చియు, రెండు చిత్తుశాసనములను ప్రవేశపెట్టియున్నారు అవి ప్రజాభిప్రాయమునకై ప్రకటింపబడినవి ఇవి మరల శాసనసభయందు రాజోభ్రు బహదూర్, ఇప్పుండారు సెలలలో చర్చింపబడును.

ఈ చిత్తుశాసనములను మేము గతసంచికయందు ప్రకటించియుంటిమి. శానిలో వితంతూద్వాహముగూర్చిన చట్టముగాంచిన వారికివితంతూద్వాహము నిర్బంధముగ లేకుండుట బోధపడగలదు అనగా ఎవరు చేసికొనదలచియున్నారో వారికి ఆటంకములేకుండచేయుట ఈవిధముగ వివాహము చేసికొనిన వితంతువుల సంతానమునకు వారసత్వపు హక్కు ఇతరులవలెనుండును ఇంతటితో సనాతన ధర్మపరాయణులమని చెప్పుకొనువారికి కలిగెడునష్టమేమియులేదు ఏలయన సనాతనధర్మ పరాయణులు పత్తిన నోరు పెట్టుకొని మొత్తుకొనుచున్నను వితంతుద్వాహములు చేయదలచుకొనినవారు చేసికొనియే తీరుచున్నారు ఇట్టివారికి సంఘబహిష్కారమొకప్పుడుండెను కాని ఇప్పుడదికూడ సడలిపోవుచున్నది కొందరు సనాతన ధర్మపరాయణులు ఈ వివాహములకు లోలోన సమ్మతించినను పైకిమాత్రము ధైర్యముతో ఆ విషయమును వెల్లడింపరు కాలస్థితినిబట్టి మార్పుజెందుటకు సనాతన ధర్మపరాయణులు ఇచ్ఛగించకున్నవారు సనాతన ధర్మమునే పట్టుకొని ప్రాకులాడుచు కాలముగడిపెదరుగాక! కాని ఈచిత్తుశాసనమును ఆక్షేపించకుందురుగాక

ఇట్టి శాసనము బ్రిటీషు ఇండియాలో అరశతాబ్దము కు మున్నే చేయబడినది అచటనున్న పీఠాధిపతులకన్నను శాస్త్రజ్ఞులకన్నను, గొప్పవారు మనరాష్ట్రములో లేరుకదా ఈచట్టము శాసనముగా మున్ను శాసనసభవారి ఆలోచనకు వచ్చెడిసిన అప్పటి ప్రజాభిప్రాయమునకు ఇప్పటి ప్రజాభిప్రాయమునకు హామ్యాకాశ భేదము గలదనుట అయినను ఉక్తకాలమునకే యీ చట్టమంగీకరింపబడిగా ఈ రాష్ట్రములో కూడ వితంతూద్వాహమునకై ప్రభుత్వమువారంగీకారమొసగినంతనే మునిగిపోవునదేమియు నుండబోదు కనుక కాలపరిస్థితులనుసరించి యీ చిత్తుశాసనము అంగీకరించుటకు దేశీయులు కోరుచున్నాము.

ఇక రెండవ చిత్తుశాసనము గర్భాధాన వయో నిర్ణయమునకు సంబంధించినది. మన ధర్మశాస్త్రములు బాలభార్యలతో సంభోగించుటకెన్నడు సమ్మతింపవు కాని శాస్త్రవిహితము నన్నగిల్లిన నాడి ప్రజలలో మూఢాచారములు ప్రబలి మనలమ్మిడు మెచ్చుటతో వేదవాక్కులగుచున్నవి. అందుచే కొందరు బాలికలకు రజస్వలాత్పూర్వమే గర్భాధానము చేసిన ఆబాలికయొక్క భర్తకు అయుర్వృద్ధియనియు, బాలిక ఋతుమతియైన పిమ్మట రజస్వలయైనచో భర్తకు కీడు కలుగుననియు నొక ప్రమాణముచేసి బాలికలకు ౧౦ లేక ౧౧ సంవత్సరములయీడువచ్చినంతనే గర్భాధానము చేయ మొదలిడిరి దీనిచే కలుగుచున్న అనర్థములను వారు గమనించుటలేదు. మనలమ్మ తనమనుమరాండ్రు పెద్దలైరనియే సంతసించుచున్నారు ఇట్టి మూఢాచారములకు సేవకులమగుమనలను మేమన్నవంటే, వారు దూషించకుందురా! బాలభార్యలు తీరని రోగములపాలై వరితపించకుందురా? సంతానము కలిగినచో పురిటిలోనే గిట్టకుండునా? ఇట్టి ఆచారములకు లోబడిన జాతి దిన దినము క్షీణించకుండునా?

ఇవియన్నియు దృష్టియందుంచుకొనియే పండిత కేశవరావుగారీ సవరణమును ప్రవేశపెట్టియున్నారు కొందరు తలంచినట్లు ఆర్యసమాజాభిప్రాయములను వ్యాపింపజేయుటకుగాదు ఈ చట్టము ఒక హిందూజాతికే కాదు. నిజాంరాష్ట్రమందలి అన్ని జాతులవారికిని, అన్ని మతములవారికిని వర్తించగలదు. ఇంతియకాక ఈ సెక్షను ఇండియన్ పినల్‌కోడునందు గలదు ఇది పెక్కు సంవత్సరములక్రిందనే దానిలో చేర్చబడినది. ఈ సెక్షనుకు మనము వ్యతిరేకాభిప్రాయము గనపరచిన బ్రిటిష్ ఇండియా సోదరులు మన అజ్ఞానముగూర్చి నవ్వెదరనుటలో ఆశ్చర్యములేదు. కొందరిట్టి చట్టముండిన పోలీసువారికి గృహసంబంధమగు కార్యములలో జోక్యము కలిగించుకొనుట కవకాశము కలుగుననియు, ఇందువలన పెక్కు కష్టములు సంభవించుననియు, అందువలననే దీనిని ఆక్షేపించుచున్నామనియు, నుడివెదరు ఈ సెక్షను అమలు పరచిన నాటినుండి పోలీసువారు అన్యాయమైన జోక్యము కలిగించుకొనినట్లు మేము వినియుండలేదు ఇక్కడి పరిపాలనా విధానమునుబట్టి అట్టిభయమున్నచో దానికై తగిన రక్షణోపాయము చేయవచ్చును పండిత కేశవరావుగారికిని ఇట్టి రక్షణోపాయముగూర్చి అనగాపోలీసువారి అనవసరజోక్యము కలిగించుకొనకుండ ఏదేని పద్ధతిని సూచించ గోరుచున్నాము

ప్రజలీ రెండు చిత్తుశాసనములగూర్చి బాగుగనాలోచించి తమఅభిప్రాయములు సూచించెదరుగాక మతరక్షకులమని దంభాచారములు పలుకువారి మాటలు నమ్మకుందురుగాక

అదనపు పోలీసు

బీదర్ జిల్లా ఓద్గిరపురమున శాంతికి భంగము కలుగకుండునట్లు ౨౭ గురు పోలీసులు ఒక సంవత్సరము కొరకు నియమింపబడిరి

ఫలములు, కోళ్ల ప్రదర్శనము

రాబోవు ఫర్వర్దిసెలలో హైదరాబాదు పబ్లిక్‌గార్డెనులో ఫలములు తరకారీలు పుష్పములు కోళ్ల ప్రదర్శనము జరుగును మేలైనవి తెచ్చిన వారికి బహుమానములొసగబడును వివరములు దఫేదారు ... పంపబడును ప్రదర్శనము జరుగుటకు ముందు ప్రకటించబడునని ప్రభుత్వము తెలుపుచున్నారు

గుజరాతు పరిస్థితులు

కృషీవలుల ధాన్యమును వేలము పాడుట

... గ్రామమునందు జప్తుచేసిన ధాన్యము కుప్పలు ... వేలము చేయబడెను అక్కడినుండి అధికారులు గ్రామమునకు జప్తుచేయబడిన ... కుప్పలను ... చేసిరి ఈ మొత్తమును ... కట్టుటకు జనాభట్టి ఈవిధముగ బార్డోలియందు ధూమకేతువువలె ... చేయుచున్నది

ఒక ముదసలి జవాబు

బడోదా ఇలాకాలో గుడిసెలయందు నివసించుచున్న రైతులు అధికారులు వచ్చుచున్నారని వార్త విని గుడిసెలనుండి వెడలిపోయిరి ... డిప్యూటీ కలెక్టరుగారు వారికి గుడిసెలలోయున్న ఒక ముసలిదానితో ... మీ ... వెళ్ళిందని చెప్పుము అని ... ముదసలి ...మహాత్మాజీ ... ఏమందునో ... చిల్లిగవ్వ ... చెల్లించమని చెప్పెను

మనోహరమైన ప్రసంగము

పూర్వము బెరాదు విఠాయందు ... ఒక రైతు యింటిలో ... జప్తుచేసి ౫ గురు పురుషులను ౩ గురు స్త్రీలను అరెస్టుచేసిరి ... అరెస్టుచేసినవారిని ... ఏమి ... చేయలేదని ... కృతనిశ్చయులైరి

ఇస్మాయిల్ దేశాయిగారు పోలీసు ... గ్రామమునకు వచ్చిరి పిక్కెటింగుచేయు స్త్రీలను అరెస్టు చేయుటకై వారు వచ్చియుండిరి పోలీసువారు ... లాఠీలతో కొట్టినను, ... కొట్టిరి పిక్కెటింగుచేయు స్త్రీలు అక్కడికి వచ్చినప్పుడు ఈ క్రింది ప్రసంగము జరిగెను —

ఇస్మాయిల్ — మీరెందుకై పిక్కెటింగు చేయుచున్నారు

మితుబహెన్ — మా దేశముకై చేయుచున్నాము. కనుక దయచేసి మాకు ఆటంకపెట్టకుము మీకు ఇవ్వబడిన శాసనము మీవద్ద వారంటు యున్నయెడల మాకు చూపించుడు మేము అరెస్టు అగుటకు సిద్ధముగ నున్నాము

ఇస్మాయిల్ — మీరబలలగుటచే నేను కనికరము వహించుచున్నాను

మితుబహెన్ — మేమిప్పుడు స్త్రీలముకాము దేశ స్వాతంత్ర్యమునకై పోరాడు పురుషులము మీరు చేయదలచిన కార్యము చేయవచ్చును.

ఇస్మాయిల్ — మీరీవిధముగ జవాబొసంగిన మా పోలీసు వారలెట్లు భరింతురు?

మితుబహెన్ — మాకు పోలీసువారలతో ఏమాత్రము సంబంధము లేదు

ఇస్మాయిల్ — పిక్కెటింగు మానుకొనుడని సోదరభావముగ నాలోచించుచున్నాను

మితుబహెన్ — మీరు ఉద్యోగమునకు రాజీనామా నిచ్చి దేశసేవకై మీసోదరీమణుల ప్రక్కన నిలువవలెను. దయచేసి మీసోదరుని భార్యనుకూడ మాతో పాటు పిక్కెటింగు చేయుటకై పంపుము

ఇస్మాయిల్ — హైందవులు ... ధరింప జాలరు

మితుబహెన్ — దేశ స్వాతంత్ర్యము సంపాదించుటకై ... మనిషమములేదు

ఇస్మాయిల్ — మీకు శ్రమ ఇచ్చినందుకు క్షమించుడు

వస్తు ప్రదర్శనము

పురోద్యాన వనమున ప్రాచీన వస్తు ప్రదర్శనశాల ... గల ... తెరచిన దేశములోని ప్రాంతముల ...

... తెలియుచున్నది —

స్థానిక వార్తలు

సేటు లక్ష్మీనారాయణగారు

గౌరవనీయులగు రెసిడెంటుగారు దివాన్ బహద్దరు సేటు లక్ష్మీనారాయణగారికి నిజాం రాష్ట్రమునందలి బ్రిటిషు వారి వ్యాపారస్థానములలో స్వయముగ విచ్చుటవసరము లేకుండ ఆజ్ఞప్రసాదించిరి

వ్యవసాయకుల సంఘకమిటి

ఈకమిటి ౩ ౩ వ తేదిన పబ్లిక్ [illegible] సమావేశము జరిగెను. సభ్యులలో కొందరుగారు మాత్రమే రాగలిగిరి. సంఘోద్దేశములగూర్చి చర్చింపబడెను. వివరములు [illegible] అంగీకరింపబడినది

[ఎచ్ ఎక్]

శ్రీమతి కామేశ్వరమ్మగారు

తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలుగ [illegible] ఇచటికి వచ్చిరి. వారి రాకనుగూర్చి [illegible] ప్రతినిధి ప్రశ్నించగ [illegible] గూర్చి తెలిపికొను టకై వచ్చితిమని జవాబొసగిరి. వీరు ఆదివారమునాడు [illegible] ౫ గంటలకు [illegible] మీద హాలులో స్త్రీ [illegible] గూర్చి యుపన్యసించిరి. నాటి రాత్రియే కాకినాడకు వెడలిరి. వీరు ఇచటివారికి దిగుపసందే శ మొసగిరి,—

"నిజాం రాష్ట్రమువారు స్వదేశీ అభివృద్ధికై ప్రయత్నింపవలయును. [illegible] తొలగించుటకును ఖద్దరు ప్రచారము చేయవలయును"

(ఎచ్ ఎక్ ఎస్)

ఆంధ్రాభ్యుదయము

బ్రాహ్మణరు శిరుగూరి హనుమంతరావుగారి సోదరులును, ఇటీవల ఐ సి ఎస్. పరీక్షలో కృతార్థులై వచ్చిన వారునగు, [illegible] రావుగారు మధ్యరాష్ట్రములోని బిలాసపూరుపై నియమింపబడిరి

తహసీల్దారుల సెలవులు

[illegible] తహసీల్దారగు రజాఅలీ సాః వైనెల ౧ తేది నుండి సెలవుపొందినందున వారిస్థానె ఉమీదువారులగు [illegible] రామయ్యగారు నియోగింపబడిరి.

పాల్వంచ తహసీల్దారు సెలవు గైకొనినందున [illegible] రిబములు నాగులపల్లి [illegible] య్యగారి నియమింపబడిరి

ఉస్మానియా కళాశాల పరీక్షలు

ఈ కళాశాల అర్ధసంవత్సర పరీక్షలు [illegible] నెల మొదటివారములో జరుగును. పరీక్షల అనంతరము సీతాకాలపు సెలవులు ఒక నెల యొసగబడును.

నిజాం రైల్వే

నిజాం స్టేటు రైల్వేలో వ్యాపారము పడిపోయి [illegible] నష్టము వచ్చుటచే కొందరుద్యోగుల తగ్గింపనున్నటు తెలియు చున్నది.

వాతావరణము

నాలుగైదు దినములనుండి చలి విస్తరించినది. దీనిచే ప్లేగువ్యాధి వృద్ధియగునేమో యని ప్రజలు భయపడుచున్నారు

బహిరంగ సభల గస్తీ

ఈ గస్తీ జారీచేయబడి నై ౧౭వ తేది వరకు ఒక సంవత్సరమగును. [illegible] బహిరంగసభ జరిపి ఈ గస్తీని రద్దు చేయుటకు ప్రభుత్వము వారిని కోరుటకై ఆంధ్రజనకేంద్ర సంఘ కార్యదర్శులగు మాడపాటి హనుమంతరావు పంతులుగారు తెలిపియుండిరిగాని గస్తీ ప్రకారము సభకై కొత్వాలుగారి వద్ద దరఖాస్తు పెట్టుకొనబడెను. వారు దీనికి [illegible] జవాబొసగిరి —

ఈ సభగూర్చి మహాకమాసర్కారునకు [illegible] దయచేసి [illegible] మంజూరి నిచ్చు [illegible] సభా ప్రయత్నము చేయవలెను మహాకొత్వాల్ సర్కారునుండి ఆజ్ఞవచ్చిన వెంటనే మీకు తెలుపబడును.

లతీఫ్ యార్జంగ్ బహద్దరు

వీరు [illegible] కాన్ఫరెన్సుల [illegible] యుండిరి [illegible] రోజుయాత్ర [illegible] నియమింపబడిరి

పోలీసు బల్దా

[illegible] కార్యాలయ [illegible] సాః [illegible] కార్యక్రమము [illegible] బడినది

రెసిడెన్సీ జనాభా లెక్కలు

రెసిడెన్సీ జనాభాగూర్చి నాలుగు డివిజనులు ఏర్పాటు చేయబడినవి. వీనికి ఖా బ॥ మహమ్మద్ [illegible] జంవారిక్కర్ ఎం ఎ గారలు సూపరింటెండెంటులుగా నియమింపబడిరి. [ఎచ్ ఎక్]

ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షలు

మెట్రిక్యులేషన్ పరీక్ష ఖుర్దాదునెల ౧౫ వ తేది నుండియు ఇంటర్మీడియేటు బి ఎ ఎం ఎస్ సి పరీక్షలు ఖుర్దాదునెల ౨ వ తేదినుండియు ప్రారంభమగును.

షఫీ సాః విజయము

షఫీఅహమద్ సాః ఉస్మానియా కళాశాల విద్యార్థులు. వీరింతవరకు కలకత్తా నగరమున జరిగిన ఈత పందెములలో ప్రథములుగ జయమొందిరి. అందుచే ప్రభుత్వ సహాయమునొంది ఇంగ్లండునకు ఇంగ్లీషు చానెలు ఈదుటకై వెడలిరి. కాని వాతావరణము అనుకూలముగ లేనందున వర్తింగ్ కార్పొరేషన్ బాత్సు Worthing Corporation baths] లో ౬ గంటలు ౧౧ నిమిషములలో ఈదిరి. ఇ తవరకు రిజో [Rizko] అనువారు దీనిని ౬ గంటలు ౨ నిమిషములలో ఈదియుండిరట. షఫీ సాః ఇంగ్లీషు చానెలు ఈదివచ్చునటుల [illegible] ప్రదానము [illegible]

రాధాబాయి శిశుసంరక్షక కేంద్రము

సికింద్రాబాదు పల్లగుంటవద్దనున్న ఈ కేంద్రము యొక్క వార్షికోత్సవమును హెల్తు విజటర్సు క్వార్టర్సు [Health Visitors Quarters] శంకుస్థాపనము సోమవారమునాడు గౌరవనీయులగు రెసిడెంటుగారి యాజమాన్యమున జరిగెను. అధికార అనధికార ప్రముఖులు పెక్కుమంది వచ్చిరి. సివిలు అసుపత్రి మెడికలు ఆఫీసరులగు [illegible] గారు ఈ కేంద్రము యొక్క యుద్దేశము గూర్చి యుపన్యసించిరి. రెసిడెంటుగారు ఈ కేంద్రమునకు రు ౫౦౦ వ్యయము సెలవు గలదనియు విరాళముల మూలమున రు ౧౦౦ నెలకు వచ్చుచున్నదనియు, కనుక ప్రభుత్వము దీనికి సహాయము గావించవలయునని కోరిరి. అనంతరము హెల్తు విజటర్సు శంకుస్థాపనము చేసిరి. అతిథులు ఉపకారము చేసత్కరింపబడిరి. రాజాధనరాజగిర్జీగారు కృతజ్ఞతాభివందనములు సమర్పించిరి. శ్రీమతి రాధాబాయిగారు రాజా ధనరాజగిర్జీ మహాలక్ష్మీలకును శిశువులకును, ఉడుపుల నొసగిరి. బాల బాలికల కృతజ్ఞతా గీతములు పిమ్మట సభ ముగిసెను.

హైదరు నవాజజంగ్ బహద్దరు

నిజాంరాష్ట్రము పక్షమున రౌండుటేబిల్ సభా ప్రతినిధులగు నవాబు సర్ హైదరు నవాజజంగ్ బహద్దరు భారతదేశీయ సంస్థానముల ప్రతినిధుల సంఘమునకు అధ్యక్షులుగ యెన్నుకొనబడిరి. ఈ సభ అందలి నగరమున జేమ్సుపాలెసునందు రౌండు టేబిల్ సభకు దేశీయ సంస్థానముల యొక్క సూచనలను గావించుటకై సమావేశమగును.

నన్నయ భట్టారక జయంతి

శ్రీకృష్ణదేవ రాయాంధ్రభాషా నిలయమున గత గురువారమునాడు సాయంత్రము ౬ గంటలకు బ్రః శ్రీ మదిగొండ బుచ్చయ్య లింగశాస్త్రి గారి అధ్యక్షతతో నన్నయ భట్టారక జయంత్యుత్సవము జరుపబడెను. ఆరంభమున అధ్యక్షుని ఎన్నిక జరిగెను. ప్రారంభోపన్యాసము తరువాత శ్రీ కోటమర్తి నాగేశ్వరశర్మ అష్టావధానిగారు మనోహరముగ నుపన్యసించిరి. తరువాత శ్రీయుతులు శ్రీనివాసాచారి బి ఏ ఎల్ టి విద్వాన్ నర్సాపల్లి విశ్వనాథశాస్త్రి ఎం ఏ గార్లు ఉపన్యాస మొసగిరి. తరువాత ఆదిరాజు వీరభద్రరావు గారు మృదుమధురముగ ప్రసంగించిరి. అధ్యక్షులు గంభీరమగు నుపసంహారోపన్యాసము జరిగిన తరువాత కృతజ్ఞతా వందనములతో సభ ముగిసెను.

యువరాజులు

యువరాజులగు అజంజా, మొజంజా బహద్దరు అజంటా, ఎల్లూరా వీక్షించుటకై శని వారమునాడు వెడలిరి

ప్లేగురిపోర్టు

నైనెల ౬వ తేది రిపోర్టు దిగువ విధముగ గలదు

సుల్తాన్‌షాహి	౧ వ్యా	
గౌలీపురము	౨ ”	౧ మ
మహబూబుమండి		౧ ”
యాకూత్‌పురము	౨ ”	
కట్టెలగూడెము		౧ ”
దబ్బీరపురము	౧ ”	౧ ”
మొత్తము	౬ ”	౪ ”

యుద్ధవిరామదివసము

నిన్న జర్మనీ మహాసంగ్రామ విరామదివసమగుటచే సార్వభౌముని కోరిక ప్రకారము పదకొండు గంటలకు హైదరాబాదు, సికిందరాబాదు పట్టణములయందు రెండు నిమిషములు పనులు కట్టిపెట్టబడెను. సికిందరాబాదునందు యుద్ధములో హతులైనవారి జ్ఞాపకార్థము నెలకొల్పబడిన స్తంభమువద్ద సైనికులు వందనము గావించిరి. దానిపై పూలహారములు వేయబడెను. చర్చిలలో ప్రార్థనలు గావింపబడినవి.

నిజాంకాలేజి ఖేలనములు

సోమవారమునాడు నిజాంకాలేజి ప్రస్తుత, పాత విద్యార్థుల ఖేలనములు జరిగినవి. గెలుపొందిన వారికి నవాబు సలాబజ్జా బహద్దరు బహుమానముల నొసగిరి

బహుమాన ప్రదానసభ

ఉస్మానియా కళాశాల బహుమాన ప్రదానసభ నైనెల ౧౧ వ తేదిన మహారాజా బహద్దరు యాజమాన్యమున జరుగును.

(ఎచ్. ఎక్.)

హార్డింజి ప్రభువు

పూర్వపు రాజప్రతినిధులగు వీరు డిసంబరు నెలలో ఈ నగరమునకు రానున్నారు

(ఎచ్ ఎక్)

మహారాజా బహద్దరు

వీరు శనివారమునాడు కరీంనగరు, ఆసిఫాబాదు జిల్లాల పర్యటనమునకు వెడలిరి

జంతుహింసా నివారణసంఘము

మిసెస్ కాలెన్సుగారి అధిపత్యమున గత (7—11—౩0, శుక్రవారము సాయంత్రము 5_30 గంటలకు, బేగంపేటలోని మిస్టర్ కాలెన్సుగారి భవనముపై సంఘముయొక్క అంతరంగికసభ జరుపబడెను. నవాబు హైదరుజంగ్ బహద్దర్ మిస్టర్ బర్నెట్ ఖాన్‌సాహెబు [illegible] గారు సేట్ పున్నంచంద్ గణేశమల్జి సఖ్యిగారు సేట్ జోరావర్ మోతీలాల్జిగారు మిస్టర్ శ్రీనివాసరావు శర్మ దేవరావు జదకరు ఏం ఎ భాగ్యరెడ్డివర్మ సభ్యులు వచ్చియుండిరి. రాబోవు డిసెంబరు మాసమున పబ్లిక్ సభను జరుపు గురించియు, సభ్యులసంఖ్య హెచ్చించుటకై ప్రయత్నము చేయుగురించియు, నూతన యెన్నికలు జరుపుటగూర్చియు, ఇతర సాధారణ విషయములును ఆలోచింపబడెను. ఉపసిత సభాసదులు రూ॥ ౭౨ విరాళము లొసంగుటకు వాగ్దానము చేసిరి. సెక్రటరిగారు అధ్యక్షురాలికి సభ పరపున వందనము లర్పించిరి. అంతటితో సభ ముగిసెను

(రిపోర్టర్)

గ్రామసమాచారములు

కరీంనగరము

(స్వకీయ విలేఖరి)

మహారాజా బహాదురు పర్యటనము

జై ౧౯ వ తేదీ:—ప్రభుత్వ సభాధ్యక్షులగు మహారాజా సర్ కృష్ణప్రసాదు బహాదుర యమీనుస్సల్తనత్ గారు జైర వ తేదిన పెద్దపల్లికి విచ్చేసిరి. ౧౯ వ తేదిన ఉదయము సుమారు పదిగంటలకు మహారాజాగారు ఇచ్చటికి దయచేసి తమకొరకు నియమింపబడిన ప్రత్యేక భవనమున విడిసిరి. వీరివెంట ఓరుగల్లు సుబేదారులగు దారాబ్జీ చీనాయిగారు యుండిరి. వీరికి సన్మానపత్రము ప్రభుత్వోద్యోగుల పైపునుండి సమర్పింపబడెను. అనంతరము వీరు జిల్లా తాలూక్దారు కార్యస్థానమును, తహసీలు కచ్చేరియును, జిల్లా న్యాయస్థానమును తిలకించి సుమారు పన్నెండు గంటలకు పెద్దపల్లికి వెడలిరి.

వివిధ ప్రభుత్వ కార్యాలయములవారు తమ కార్యాలయములను పతాకములతోడను కమానులతోడను అలంకరించిరి. తిరిగి సాయంత్రము ఐదు గంటలకు ఉన్నత పాఠశాల ఖేలస్థలమున ఏర్పాటు చేయబడిన ఖేలనములు, విద్యావస్తు ప్రదర్శనములను తిలకించుటకై విచ్చేసిరి. ఈ గ్రౌండు ముందర ఉపాధ్యాయ సంఘము వారిచే తయారుచేయబడిన కమాను యుండెను. పతాకములతో గ్రౌండు అలంకరింపబడి యుండెను. స్థానిక ప్రభుత్వోద్యోగులును ఇతర ప్రముఖులందరును వచ్చి యుండిరి.

పోలీసువారి సలామియు మిషను పాఠశాల బాలికల వందనమును జరిగినపిమ్మట మహారాజాగారు విద్యావస్తు ప్రదర్శనశాలలోని ప్రదర్శనవస్తువులను తిలకించిరి. అనంతరము బహుమతి ప్రదానము జరిగెను, తర్వాత జగిత్యాల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులగు సాహెబ్ జమీాను అబ్బాసు సా॥ స్వవిరచిత పద్యములను ఉర్దూలో మహారాజా బహాదురువారిముందు చదివిరి. తదనంతరము ఓరుగల్లుసూబాక్ ఉపాధ్యాయసంఘాధ్యక్షులును సదరు మొహతెమిములును నగు మౌల్వీ సయ్యదు జుల్ఫికార్ అలీ ఖాను సా॥ బి, ఎ, బి, టి, సన్మాన పత్రమును చదివిరి. ఈ సన్మానపత్రము ప్రేమూలోనుంచి మహారాజా బహాదురుకు సమర్పింపబడెను. మహారాజాగారు ఈసన్మానపత్రమునకు ప్రత్యుత్తరము నొసగిరి. బహుమానములు పంచిపెట్టబడిన పిమ్మట మహారాజాగారికి ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి కలుగుగాక యని ప్రార్థించిరి. మహారాజా బహాదురు కరతాళధ్వనులు మిన్నుముట్టుచుండ సుమారు ఎనిమిది గంటలకు తిరిగి పెద్దపల్లికి వెడలిరి.

వరంగల్లు

(ఒక విలేఖరి)

జైసెల ౧ తేది,—అజాహు ౨౬ వ తేది ఉదయము చకిలం భాపయ్యగారి గృహిణియగు రాజ్యలక్ష్మమ్మగారు ౫ గురోజులు జ్వరముచే పీడింపబడి అయిదవ దివసమున కాలధర్మ మొందిరి ఈ సాధ్వీమణి సాధుజనసేవ అదరణమున్నగు సద్గుణములకు నిధిగ నుండెను. ఈమె యొక్క ఆత్మకు పరమేశ్వరుడు శాంతినొసగు గాక!

సవరణ

డా॥ ఏ. ఆర్ రుగార్థిస్లు వ్రాయుచున్నారు:—

వైద్యము జంతువర్గము. అను వ్యాసములో దిగువ భాగములో ౭ భాగములు కటుకరోహిణి అని జదువుటకు మారుగ ౯ భాగములు కటుకరోహిణియని జదువ ప్రార్థితులు.

రౌండు టేబిల్ మహాసభ

నేడు సార్వభౌముడు ప్రారంభించును

రౌండుటేబిల్ సభా విషయమున ప్రపంచము నందలి అన్ని దేశములవారు ఆతురతతో జూచుచున్నారు. నేడు పార్లమెంటు రాయల్ గాలరీయందు ఈ సభను జార్జిసార్వభౌముడు ప్రారంభించును. వీరి ప్రారంభోపన్యాసము నిస్తంతీద్వారా అన్ని దేశములకు వినిపించునట్లు ఏర్పాటు చేయబడినది.

ప్రతినిధులు

ఈ సభయందు పాల్గొనుటకిపుడు బ్రిటిషు ఇండియా పక్షమున ౫౭ గురు ప్రతినిధులును, స్వదేశ సంస్థానముల తరపున ౧౬ గురును, బ్రిటను యొక్క మూడు రాజకీయ పార్టీలనుండి యెన్నుకొనబడిన ౧౩ గురు ప్రతినిధులును గలరు. ఇంతియుగాక గవర్నరులగు సర్ మాల్కొంహేలీ, సర్ చార్లెస్ ఇన్నిస్‌గార్లు ఖాడ్ అలోచన చెప్పుటకై సభయందు పాల్గొనెదరు.

వివిధవార్తలు

సంతాలు పరగణాలలో అల్లరి

నవంబరు ౧౦ వ తేదిన సంతాలు పర్గణా(పట్నా)లో అల్లరిజరిగినది. సభలు జరుగకుండ ౧౪౪ సెక్షను అమలు పరచుటచే కొందరు పోలీసులపై రాళ్లురువ్విరి. అందువలన పోలీసు సూపరింటెండెంటు ఒక ఇన్‌స్పెక్టరు, ౧౪ గురు జవానులకు, ౯ చౌకీదారులకు, గాయములు తగిలినవి. ౫౭ మంది అరెస్టుచేయబడిరి.

ముంబాదేవి కాల్పులు

బొంబాయి నగరమునముంబాదేవివీధిలోఆదివారమునాడురాత్రివర్తకులుగుమిగూడపోలీసువారులాఠీలతోకొట్టిరి. ౧౨గురికి గాయము తగిలెను. పిమ్మట అచట అనేకులు గుమిగూడిరి. పోలీసువారువచ్చి లాఠీలతోకొట్టిరి. ౫ గురికి గాయములుతగిలెను. జాతీయ పతాకమును లాగివేసిరి. కొందరు దుండగీండ్రు పోలీసువారిపై రాళ్లురువ్వగ వారు తుపాకుల కాల్చిరి. దానిచే ఒకనికి గాయముతగిలెను. పిమ్మట సభజరిగినది.

రామ్సే మెక్డొనాల్డుగారు

బ్రిటను ప్రధాన మంత్రులు. రౌండుటేబిల్ సభాధ్యక్షులు.

పటియాల మహారాజాగారు

వీరు నరేంద్రమండలి అధ్యక్షులు రౌండుటేబిల్ సభయందు భారతస్వదేశ సంస్థానము పక్షమున జవాబునొసగెదరు.

చర్చాపద్ధతి

ఈ సభయందు ౯ జప్రతినిధి సూచించినట్లు సైమన్ నివేదిక, లేక వేరే నివేదికల ఆధారముపై చర్చలు జరుగును. నేడు ప్రారంభోత్సవము జరిగిన పిమ్మట ఒక్కొక్క విషయము గూర్చి ఆలోచించుటకు ఉపసంఘములు సేంటుజేమ్సు పాలెసునందు జరుగును.

నేడు

జార్జి సార్వభౌముడు ప్రారంభోపన్యాసము గావించిన పిమ్మట బ్రిటను ప్రధాన మంత్రులగు రామ్సే మెగ్డొనాల్డుగారు అధ్యక్షత వహించెదరు. వారు తమస్థానమున సాంకే ప్రభువు అధ్యక్షులుగ నుండునట్లు ప్రకటించెదరు బరోడా మహారాజు, పటియాలా మహారాజు, సర్ అక్బర్ హైదరీగారు స్వదేశ సంస్థానముల తరఫునను, గౌరవనీయులగు శ్రీనివాసశాస్త్రిగారును, జిన్నా సా॥ ను బ్రిటిషు ఇండియా పక్షమునను, జవాబు నొసగెదరు.

బొంబాయి ప్రభుత్వ ప్రకటన

కర్ణాటక రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమును, దీనితోసంబంధముగల ఇతరసంఘములును, అక్రమ సంఘములుగ ప్రకటింపబడినవి.

ప్రభుత్వమునకు నోటీసు

మహాత్మాజీ నవజీవన్ ప్రెస్ నుంచిన గృహయజమానులగు జీవన్‌లాలు దేశాయి బారిస్టరుగారు బొంబాయి ప్రభుత్వమునకు ప్రెస్ ఆర్డినెన్సు ప్రకారము నవజీవన్ ప్రెస్ వశపరచుకొనిన తేదినుండి రు ౪౦౦ నెల చొప్పున ఇంటిఅద్దెయొసగుటకు రెండు నెలల నోటీసు యిచ్చిరి. ఈగడువుదీరిన పిమ్మట వీరు దావాచేయుదురట.

అదనపు పోలీసు

మూనైరు (బహారురాష్ట్రము) జిల్లాలలో శాంతికి భంగము కలుగకుండునట్లు జూచుటకై ప్రభుత్వము ౧౦౦ మందిపోలీసువారిని నియమించిరి. వీరి ఖర్చు ప్రజలే భరించవలయునట.

భగవద్గీత ధర్మము

(అరవిందయోగి)

యోగశాస్త్రములందు వివరింపబడిన యోగమునకు భగవద్గీతయందు చెప్పబడిన యోగమునకు కట్టి సంబంధము లేదు.

సర్వకాల సర్వావస్థలయందు భగవంతుని స్మరించుచుండవలయును.

శ్రీ కృష్ణ భగవానుడు భగవద్గీతయందు పలుచోట్ల యోగ శబ్దమును వ్యవహరించి యుక్తావస్థను వర్ణించి యున్నాడు. కాని యోగశాస్త్రములయందు వివరింపబడిన యోగమునకును భగవద్గీతయందు చెప్పబడిన యోగమునకు నెట్టి సంబంధమును లేదు. భగవానుడనేకస్థలములయందు సన్న్యాసమును ప్రశంసించి ఆ నిర్దేశ్యపద బ్రహ్మోపాసన వలన గలుగు పరమగతినిగూడ నిర్ణయించి యుండెను. కాని యీ విషయముల నతి సంక్షేపముగ వివరించి త్యాగ మహిమను, వాసుదేవుని మీద శ్రద్ధను ఆత్మ సమర్పణము వలన కలుగు పరమగతి మొదలగు వివిధోపాయములను అర్జునకును విపులముగ బోధించెను. ఆరవ యధ్యాయమందు రాజయోగ వర్ణనంబొకింత కలదు. అందువలన భగవద్గీతను రాజయోగమునకు వ్యాఖ్యాన గ్రంథమని నుడువ జనదు. మానవుడు సర్వ సమత్వము నుపలబ్ధికొంది ఆసక్తితోడ కర్మ ఫలమును త్యజించి శ్రీ కృష్ణుని పదసరోజములయందు సంపూర్ణముగ నిర్భరపడి ఆత్మ సమర్పణంబొనర్చి నిరంతరము నిష్కామకర్మనొనర్చుచు త్రిగుణాతీతుడై స్వధర్మమును నష్టింపుచుండవలయునని భగవద్గీత నుడువుచున్నది. ఇదియే భగవద్గీతయొక్క మూలతత్వము. శ్రీ కృష్ణభగవానుడీ మహోత్తర శిక్షనే పరమజ్ఞానమనియు గూడ రిత రహస్యమనియు కీర్తించియున్నాడు. నేను మనము జగత్తునందు వికసనోన్ముఖమగు భవిష్యద్ధర్మమును, వెల్లడించునది భగద్గీతయని విశ్వసించుచున్నా. అట్టి సర్వసారమును, సమస్త మానవ పూజితమగు భగవద్గీతా రసహాస్యమును హృదయంగమ మొనర్చుకొనుట సులభము గాదు. మహా పండితులును, అత్యద్భుత మేధావంతులును, తీక్ష్ణ బుద్ధియుతులగు రిచ ..తలుగూడ భగవద్గీత యందలి గూఢార్థమును గ్రహించుటయందు భ్రమ ప్రమాదములకు లోనైరని నుడువుటకు సంశయింపజనదు. మోక్షాపేక్షతో గూడిన వ్యాఖ్యానకర్తలు భగద్గీతయందు అద్భుతవాదమును సన్న్యాస ధర్మమముయొక్క శ్రేష్టత్వమును తిలకించియుండిరి. పాశ్చాత్య ధర్మనాభిజ్ఞుడగు బంకిమ చంద్రుండు గీతయందు వీరభావమున కర్తవ్య కార్యములను నిర్వహించుటను మాత్రమే గాంచి, ఆభావమును యువకుల హృదయమందు వ్యాపింపుటకు బ్రియత్నించి యుండెను. సన్న్యాస ధర్మముత్కృష్ట ధర్మమని నుడువుటకు సందియము లేదు. దానిని కొలదిమంది మాత్రమే యాచరింపగలరు. కావున సర్వజన సమ్మతమగు ధర్మమును లక్ష్యమును, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జీవనమందును, [illegible] [illegible] [illegible] యందును [illegible] [illegible] [illegible] [illegible] అందువలన [illegible] [illegible] గతి లోకములను లభింపవలయును. వీర భావమున కర్తవ్య పాలనంబొనర్చుట మహోత్తర ధర్మమనుట నిక్కువము. కాని కర్తవ్యమననేమి యను జటిల సమస్యమీదనే ధర్మనీతియు నీతియు తల్లక్రిందులగుచున్న. "గహనాకర్మణోగతి" అని భగవానుడు నుడివి యున్నాడు. కర్తవ్యము అకర్తవ్యము, కర్మ అకర్మ వికర్మ యను వాని నిదమిత్థమని నిర్ణయించుటలో మహిజ్ఞానులుకూడ తొట్రుపడచు యున్నారు. కావుననే నిప్పుడుపాఠకులకు గంతవ్య పథమును నిర్ధారణ చేసి చూపుటకు బ్రయత్నింపను. కాని కర్మజీవన లక్ష్యమును సర్వదా యనుష్టింప తగిన నియమముల నొక్క వాక్యమును వివరింప దలచితిని. మోక్ష సన్న్యాస యోగమందు అత్యంత మమగు పరమార్థము వ్యక్తీకరింపబడియున్నది.

శ్లో॥ మన్మనాభవ మద్భక్తో
మద్యాజి మాం నమస్కురు
మామేవైష్యసి సత్యంతే
ప్రతిజానే ప్రియోసిమే॥ 65
సర్వధర్మాన్ పరిత్యజ్య
మామేకం శరణంవ్రజ।
అహంత్వా సర్వపాపేభ్యో
మోక్షయిష్యామి మాశుచ॥

ఈ రెండు శ్లోకముల తాత్పర్యము, ఆత్మ సమర్పణము, అని యొక్క మాటలో నుడువచ్చును. ఎవడెంతవరకు శ్రీకృష్ణుని పద్మములయందాత్మ సమర్పణమును చేయగలుగునో. వానియందంత వరకు భగవచ్ఛక్తి ప్రవేశించి పరమ మాగళమయ ని ప్రసాదమువలన పాపవిముక్తునిగను దేవభావ ప్రాప్తునిగను నొనర్చును. కావున మనము "తన్మనాతిద్భక్తోతద్యాజి" కావలయును "తన్మనా" అనగా సర్వభూతములయందు భగవానుని సందర్శించు చుండుటయు సర్వకాల సర్వావస్థలయందు భగవానుని స్మరించుచుండుటయు సర్వ కార్యములయందును సర్వఘటనల యందును జ్ఞాన శక్తి ప్రేమలీలలను హృదయంగమ మొనర్చుకొని పరమానందమును బొందుచుండుటయని గ్రహింపవలయును 'తద్భక్త' అనగా భగవానుని మీద సంపూర్ణమగు శ్రద్ధయు ప్రీతిని స్థాపించుకొని భగవానునితోడ సంయుక్తమగుటయని యెరుంగవలయును. "తద్యాజ" అనగా సమస్త కర్మలను శ్రీకృష్ణునకు యజ్ఞరూపమున నర్పించుటయు, స్వార్థమును త్యజించుకొని కర్మఫలము నందాసక్తిని వీడి కర్తవ్యకార్యము లొనర్చుచుండుటయని దెలిసికొనవలయును. సంపూర్ణముగ నాత్మసమర్పణంబొనర్చుట చిక్కులికరిణము. కాని కొలదిగ బ్రియత్నించినయెడల భగవానుడే స్వయముగ నభయమొసంగి గురువును, రక్షకుడును, స్నేహితుడునై యొక మార్గమున నడిపించుచుండును. "స్వల్పమప్యశ్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్" ఈధర్మము నాచరించుట సహజమును సుఖప్రదముయని భగవానుడు నుడివి యున్నాడు. సంపూర్ణ ధర్మాచరణమువలన నని ర్వచనీయమగు ఆనందమును విశుద్ధతయు శక్తియు లభ్యమగును. "మామేవైష్యసి" అనగా నన్ను బొంది నాతోడ నివసించుచుండినయెడల ప్రకృతి లభించును. ఈ వాక్యమువలన సాదృశ్య సాలోక్య సాయుజ్య సంప్రాప్తి వ్యక్తమగుచున్నది. గుణాతీతుడగువాడు భగవానునికి సదృశుడగుచున్నాడు. అట్టివానికెట్టి యాసక్తియు నుండదు. కాని కర్మ నొనర్చుచుండును. పాప విముక్తుడే మన శక్తికి [illegible] [illegible] ఆ మహాశక్తి కార్యముల యందానందిం[illegible]. సాలోక్యమ్మును కేవలము దేహపతనానంతరము బ్రహ్మలోకమున కేగుటయని తలంపరాదు. ఈ శరీరందే సాలోక్యము కలుగవలయును. దేహాయుక్తుడగు జీవుడు తనయందుండు పరమేశ్వరునితోడ క్రీడించునప్పుడు మనస్సు భాగవత భావమువలన పులకితమగుచుండును. హృదయము భగవత్ప్రేరణము వలన నానందప్లుతమగును. మాటిమాటికి భగవద్ధ్వనిని వినుచుండును. చింతనమందునను భగవత్ప్రేరణము జ్ఞాతమగుచుండును. ఇదియే మానవ శరీరమందు భగవానునితోడ సాలోక్యమని గ్రహింపవలయును. ఈశరీరమునందే సాయుజ్యము కూడ కలుగును. భగవద్గీతయందు భగవానుని యందు నివసించువిషయము చెప్పబడియున్నది. సర్వజీవులయందు భగవానుడు విరాజిల్లుచున్నాడను భావముపలబ్ధిమైనప్పుడు ఇంద్రియములన్నిటికి భగవానుడు లభించియుండు. అప్పుడు జీవుడు భగవానునియందంశ భావముగ నుండుట కేర్పడును. దీనినే శరీరమందలి సాయుజ్యముక్తియని నుడువుదురు. ఆ నుశీలనమువలననే పరమగతి లభ్యమగును. ఈ ధర్మమునందొకింత యాచరించినను గూడ మహోత్తరశక్తియు, విపులానందమును సంపూర్ణసుఖమును విశుద్ధతయు లభించును. ఈ ధర్మము విశిష్టగుణసంపన్నులగు కొంతమందికొరకు మాత్రమే సృష్టింపబడలేదు. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు స్త్రీపురుషులు, పాపయోని సంభవులు మహాపాపులు మొదలగువారందరి ధర్మ ద్వారమున తనను బొందవచ్చునని భగవానుడు నుడివియున్నాడు. మహాపాపులని నుడువబడుచుండిన వారియందనేకులు భగవానుని పద సరోజముల సేవించి చరితార్థులైనట్లు గ్రంథములయందు చదువుచున్నాము. అందువలన నీధర్మ మెల్లర కాచరణీయము. జగన్నాథుని నుందిరమందు జాతి మతవిచక్షణలకు తావులేదు. ఈపరమగతి నొందియో యొక నిర్దిష్ట ధర్మమువలన గలుగు పరమావస్థకంటె న్యూనమైనదికాదు. అట్లన్నటికిని తలంపజనదు.

(అనువాదకులు ఆర్ రంగనాథశాస్త్రిగారు)

గాంధీజీ [illegible]

[illegible]

[illegible]

దాసబోధ

[illegible] 881 పుటలు

శ్రీ శివాజీ చక్రవర్తి గారికి ప్రత్యేకించి మహర్షి శ్రీసమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తెలుగు వచనము. శ్రీ శివాజీ నిత్యము పఠించిన పవిత్ర గ్రంథము. ఇందు రాజనీతి, వేదాంతము, లోకజ్ఞానము, పరమార్థమును దర్శించు రీతి, మోక్షము, మున్నగు సర్వార్థ [illegible] లోకమాన్య తిలక్, గాంధి, తిలకు మున్నగు మహాత్ములు ప్రశంసించిన గ్రంథరాజము. మానవ జీవితము నకు గ్రంథరాజము [illegible] నాగలదు. ఇందులేని అంశములేదు. [illegible] గ్రంథ [illegible] [illegible] [illegible]

గోలకొండపత్రిక

ఏజంట్లు

హైదరాబాదు
1 జి. ఆర్. మూర్తి రబ్బర్ స్టాంపు మేకరు — గౌలిగూడ
2 నా. గారిశంకరవర్మ — రెసిడెన్సీబజారు
3 కాళిదాసు బి పురోహిత్ — ,,
4 డి. యల్. మెహతా పత్తరు మసీదు ఎదుట — గౌలిగూడ
5 ధర్మయ్యాచారిగారు భువనగిరి

గోలకొండపత్రిక
త్రూపు బజారు హైద్రాబాదు దక్కన్.
సంవత్సరము చందా
రు. ౨-౦-౦
అర్థ ,, ౧-౧-౦
౧ పత్రిక ౦-౧-౬